ఎమ్మెల్సీని కలిసిన జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దంపతులు

కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావ సురేశ్, పక్కన ఎమ్మెల్సీ కవిత, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల/జగిత్యాల రూరల్, డిసెంబర్ 24: బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావ సురేశ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, దావ సురేశ్‌తో కేక్ కట్ చేయించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

కళాశాల అభ్యున్నతి కోసం ఎంవోయూ ఒప్పందం

ఎంవోయూ ఒప్పంద పత్రాలు చూపుతున్న కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (వృక్ష శాస్త్ర విభాగం), కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల మధ్య ఎంవోయూ కుదిరింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చంద్రయ్య, ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మధ్య ఎంవోయూ, లింకేజ్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంపై ఇరువురు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, రెండు కళాశాలల మధ్య ఈ ఒప్పందం ఐదేళ్ల పాటు ఉంటుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ సుజాత, డాక్టర్ నరేశ్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ రామచంద్రం, డాక్టర్ నీలి వాసవి, పీడీ డాక్టర్ శ్రీధర్ రావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

సారంగాపూర్, డిసెంబర్ 24: ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బీర్‌పూర్, తుంగూర్‌లోని హెల్త్ సబ్ సెంటర్లను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, దవాఖాల్లో సౌకర్యాల, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ సంవత్సరంలో ఒక్కసారైన బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాధ, సీహెచ్‌వో కుద్దుస్, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

రాయికల్, డిసెంబరు 24: మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి నర్సయ్య(56) మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. రోజువారీ పొలం పనుల్లో భాగంగా నర్సయ్య తన వ్యవసాయ భూమిలో గడ్డపారతో పనులు చేస్తుండగా సర్వీస్ వైరుకు తగిలి షాక్ వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన గ్రామస్తులు పొలం వద్దకు వెళ్లేసరికి మృతి చెంది ఉన్నాడు. నర్సయ్య భార్య లింగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుధీర్ రావు తెలిపారు.

రక్తదానం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 24: బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దావ సురేశ్ జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో యువజన విభాగం నాయకులు రక్తదానం చేశారు. నాయకులు ప్రణయ్, సాయి చరణ్, మనోజ్, రమేశ్, అనిల్, శ్రీను, వంశీ, ప్రభాస్, రోహిత్, వర్షిత్‌ను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ అభినందించారు.

కల్వకోటలో చోరీ

మేడిపల్లి, డిసెంబర్ 24: కల్వకోట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దుర్గమ్మ ఆలయంతో పాటు నాలుగు ఇండ్లల్లో చోరీ జరిగినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. మూడు ఇండ్లల్లో ఏమి దొరకక పోగా, గడ్డమీది రాకేశ్ ఇంట్లో బీరువాలో భద్రపరిచిన 3 తులాల బంగారం, 3 తులాల వెండి, రూ. 35 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయంలో హుండీలోని నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

వేలం పాట

ధర్మపురి, డిసెంబర్ 24: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో 2025 జనవరి 13 నుంచి 2027 జనవరి 12వ తేదీ వరకు కొబ్బరి ముక్కలు, భక్తులు సమర్పించిన వస్త్రాలను పోగు చేసుకునే హక్కు కోసం మంగళవారం వేలం పాట నిర్వహించారు. కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు కోసం వేములవాడకు చెందిన కే వసంత్ రూ.21,90,116కు దక్కించుకున్నారు. భక్తులు సమర్పించిన వస్త్రాలు పోగు చేసుకునే హక్కు కోసం ధర్మపురికి చెందిన ఈ సత్యనారాయణ రూ.20,01,000కు దక్కించుకున్నట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.

అన్నదానం కోసం విరాళం

జగిత్యాల/ జగిత్యాల రూరల్, డిసెంబర్ 24: బీఆర్‌ఎస్ నాయకుడు దావ సురేశ్ జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని వాల్మీకి ఆవాసంలో అన్నదానం కోసం యువ నాయకుడు నీలి ప్రతాప్ నిర్వాహకులకు రూ. 3వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గాజుల శ్రీనివాస్, చిగుర్ల భగవాన్ రాజ్, చిందం హరీశ్, నవదీప్, సాయి, అక్షయ్, ఆదిత్య, ప్రణయ్, ఆద్విక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, వాల్మీకి ఆవాసానికి స్థానిక బచ్‌పన్ స్కూల్ యాజమాన్యం రూ. 11,346 అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెల్మ నవీన్ రెడ్డి, ఉపాధ్యాయులు సమతా రెడ్డి, రాణి, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

విరాళాలు అందజేత

మారుతీనగర్, డిసెంబర్ 24: పట్టణంలోని శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ద్యావపల్లి రాజారాంకు మంగళవారం సామల్ల దయానంద్ రూ.25,116, కట్కం గంగారాం రూ.50,116, మెట్‌పల్లి పోపా అధ్యక్షుడు వంగరి మధుసూదన్ దంపతులు రూ.25,116 అందజేశారు. అలాగే, పట్టణ పద్మశాలీ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

వృథాగా మిషన్ భగీరథ నీరు

కోరుట్ల మండలం కల్లూరు గ్రామశివారులోని ఒడ్డెర కాలనీకి వెళ్లే మిషన్ భగీరథ పైపు లైన్‌కు 15 రోజుల క్రితం లీకేజీ పడి నీరంతా వృథాగా పోతున్నది. ఈ విషయం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపు లైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

-కోరుట్ల రూరల్, డిసెంబర్ 24

మాట్లాడుతున్న హరి అశోక్ కుమార్

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల టవర్ సర్కిల్, డిసెంబర్ 24: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ క్యాలెండర్, డైరీ, పెన్షనర్స్ పిలుపు పుస్తకాలను సభ్యులందరికీ అందజేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పీసీ హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కే సత్యనారాయణ, మహిళా కార్యదర్శి కరుణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, ఉప్పుగళ్ల మురళీధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్‌మోహన్, మెట్‌పల్లి అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, మల్యాల అధ్యక్షుడు ఎండీ యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి, డిసెంబర్ 24: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 67 మంది లబ్ధిదారులకు రూ. 16.76 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, నాయకులు రాజాగౌడ్, ప్రతాప్‌రెడ్డి, జేడీ సుమన్, జగన్‌రావు, పురుషోత్తం, బర్ల రమేశ్, దశరథరెడ్డి, నర్సయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 24: హైదరాబాద్‌లోని మెడిప్లస్ కంపెనీలో ఫార్మసిస్టు-40, జూనియర్ అసిస్టెంట్లు-100, ఆడిట్ అసిస్టెంట్లు-30 ఉద్యోగాల భర్తీకి ఈనెల 28న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మసిస్టు పోస్టుకు విద్యార్హత డీబీ ఫార్మసీ విత్ పీసీఐ, 18-30లోపు వయస్సు గల వారు అర్హులని తెలిపారు. వేతనం రూ. 16 వేల నుంచి రూ. 25 వేల వరకు ఉంటుందని వెల్లడించారు. జూనియర్ అసిస్టెంట్ కోసం పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివి, 18-28 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ. 12,400 వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఆడిట్ అసిస్టెంట్ కోసం పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివి, 18-30 ఏళ్లలోపు వారు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి వేతనం నెలకు రూ. 13 వేలు, రూ. 250 డేలీ అలవెన్స్ ఇస్తారని తెలిపారు.

జీపీ ట్రాక్టర్ వినియోగంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

మల్లాపూర్, డిసెంబర్ 24: మండలంలోని సిరిపూర్ గ్రామంలో చేపడుతున్న హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులకు కాంట్రాక్టర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగించడంపై డీపీవో, ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ భూక్యా గోవింద్‌నాయక్ మంగళవారం తెలిపారు. గ్రామంలో ఓ కాంట్రాక్టర్ నిర్మిస్తున్న భవన నిర్మాణ పనుల్లో భాగంగా మట్టి తరలింపునకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగించడంపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల రూరల్, డిసెంబర్ 24: వెంకటాపూర్ శివారులోని వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడిగా కట్కం రాజేశ్‌కుమార్, ధర్మకర్తలుగా గంద్ర వేణుగోపాల్‌రావు, ద్యాగ రాజిరెడ్డి, పిట్టల రమేశ్, పోతుగంటి రాజేశ్, బర్కం గంగజల, నూత్‌పెల్లి మధుతో దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణాధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు బోయినపెల్లి సత్యంరావు, ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణ్, మధు, చిట్టిబాబు, నర్సయ్య, సుధాకర్, మైపాల్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, గంగాధర్, అర్చకుడు వెంకటరమణ, దేవాదాయ శాఖ అధికారులు రాజేశ్వర్, విక్రమ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

డీపీవోకు సమ్మె నోటీసు ఇస్తున్న సీఐటీయూ నాయకులు

జగిత్యాల, డిసెంబర్ 24: గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీవో నంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీల్లో చేపట్టే టోకెన్ సమ్మెకు గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు డీపీవోకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, నాయకులు కనికరపు సత్తయ్య, రేఖ, నర్సవ్వ, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జగిత్యాల, డిసెంబర్ 24: జిల్లా కేంద్రంలోని గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. డీఆర్డీవో రఘువరణ్ కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఉపాధి హామీ ఏపీడీ మదన్‌మోహన్, ఏవో బాలయ్య, డీపీఎంలు మానిక్ రెడ్డి, వెంకటేశ్, సిబ్బంది దాస్, శ్రీనివాస్, గంగాధర్, విమోచన, మరియా, రత్నాకర్, రమేశ్, హుస్సేన్, రమాదేవి, గంగారాం, సత్యం, సూరయ్య, శ్రీనివాస్, అశోక్, పురుషోత్తం, విజయలక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 24: జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ సమీపంలో గల సీఎస్‌ఐ, గోవిందుపల్లెలోని యేసురక్తం, ఎల్‌జీ గార్డెన్ సమీపంలోని ఎబ్రోన్, ధరూర్ క్యాంపులోని క్రైస్ట్ చర్చిలను క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు చేశారు. చర్చిల్లో విద్యుత్ లైట్లతో పాటు క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. క్రైస్తవులు ప్రార్థన చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

మినీ స్టేడియం పరిశీలించిన కలెక్టరేట్

స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, డిసెంబర్ 24: పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియం గ్రౌండ్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్‌ను మంగళవారం కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, స్టేడియంలో కావాల్సిన మరమ్మతులను చేయించాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ వాటర్‌ను టెండరింగ్ ద్వారా శుభ్రపరచాలని, ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, చిరంజీవి, తదితరులున్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు టీపీటీఎఫ్ మద్దతు

జగిత్యాల, డిసెంబర్ 24: జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మంగళవారం టీపీటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ, సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం ఈనెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేశ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొక్కుల రామచంద్రం, ఎడ్ల గోవర్ధన్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కూరగాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వేముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులకు మద్దతుగా దీక్షలో కూర్చున్న టీపీటీఎఫ్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Donthula RajiReddy S/o. Donthula Thakkareddy, H.No. 6-67/B, Anupuram, Vemulawada, Rajanna Sircilla Dist, my surname was changed to Dunthula Rajireddy, S/o. Dunthula Thakkareddy, my mother name Dunthula Mallamma Wife Name Dunthula Srimathi
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఎమ్మెల్యేను కలిసిన అల్లీపూర్ వాసులు

జగిత్యాల, డిసెంబర్ 24: ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కలిసి అల్లీపూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీంతో అల్లీపూర్, పరిసర గ్రామాల ప్రజలు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మంగళవారం కలిసి శాలువాతో సత్కరించారు. అలాగే, అల్లీపూర్ గ్రామస్తులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి తమ గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని వినతి పత్రం అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన శ్రీశక్తి గణేశ్ సర్కిల్ వెల్ఫేర్ సభ్యులు

జగిత్యాల టవర్ సర్కిల్, డిసెంబర్ 24: జగిత్యాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను స్థానిక హౌసింగ్ బోర్డుకు చెందిన శ్రీశక్తి గణేశ్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

కొడిమ్యాల/సారంగాపూర్/మేడిపల్లి, డిసెంబర్ 24: కొడిమ్యాల మండలం పూడూర్, సారంగాపూర్, బీర్‌పూర్, మేడిపల్లి రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏవోలు ప్రదీప్ రెడ్డి, రాజ్‌కుమార్, ఎండీ షాహిద్ అలీ, ఏఈవోలు రాజేశ్, గ్రిష్మ, ప్రశాంత్, వెంకటేశ్, ఆంజనేయులు, వినోద్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

శంకర్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, డిసెంబర్ 24: తక్కళ్లపల్లి మాజీ సర్పంచ్ మంద శంకర్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు అయిల్నేని సాగర్‌రావు, జనగం శ్రీనివాస్, కుమారస్వామి, పాలకుర్తి లక్ష్మణ్, సుధాకర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, దశరథం, గంగాధర్ తదితరులున్నారు.

ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేయాలి

మల్లాపూర్, డిసెంబర్ 24: రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలను సాగు చేయాలని ఏవో లావణ్య సూచించారు. గుండంపల్లి గ్రామానికి చెందిన పాల్తెపు గంగారెడ్డి డ్రమ్ సీడర్ పద్ధతిలో వేస్తున్న వరిపంటను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, డ్రమ్ సీడర్ పద్ధతిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. వ్యవసాయాధికారి గజానంద్, రైతులు గంగారెడ్డి, జీవన్‌రెడ్డి, రాజరెడ్డి, శ్రీనివాస్, తదితరులున్నారు.

మాజీ మంత్రి పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

వెల్గటూర్, డిసెంబర్ 24: తాళ్లకొత్తపేట గ్రామానికి చెందిన కోల ఉమారాణి, శాఖాపూర్‌కు చెందిన కొత్త సత్తయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. అలాగే, చెగ్యాం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త బొద్దు రామయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

కథలాపూర్, డిసెంబర్ 24: కథలాపూర్ మండలం బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామ శివారులోని వాగుల్లో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ వినోద్ మంగళవారం తెలిపారు. ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించాలని పేర్కొన్నారు.

బైక్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్యా యత్నం

- చికిత్స పొందుతూ మృతి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 24: బైక్ కొనివ్వలేదని మనస్తాపం చెందిన ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన ఘటన మెట్‌పల్లి మండలం వేంపేటలో జరిగింది. మెట్‌పల్లి ఎస్‌ఐ కిరణ్‌కుమార్ కథనం ప్రకారం.. వేంపేట గ్రామానికి చెందిన మామిడాల రణధీర్(19) హైదరాబాద్‌లో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రణధీర్ తండ్రి ప్రకాశ్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. కాగా, కళాశాల నుంచి ఇటీవల ఇంటికొచ్చిన రణధీర్ తనకు బైక్ కొనివ్వాలని కోరగా, తర్వాత కొనిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, కుటుంబసభ్యులు ఓ వివాహ వేడుకకు ఈనెల 22న ముంబైకి వెళ్లారు. ఈ క్రమంలో బైక్ కొనివ్వక పోవడంతో మనస్తాపం చెందిన రణధీర్ అదేరోజు ఇంట్లో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన ఇరుగుపొరుగు వారు హుటాహుటిన మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న తండ్రి సోమవారం దుబాయ్ నుంచి వచ్చాడు. కాగా, రణధీర్ చికిత్స పొందుతూ మంగళవారం వేకువజామున మృతిచెందాడు. తండ్రి ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

కొడిమ్యాల, డిసెంబర్ 24: చెప్యాల జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి సందర్శించారు. మధ్యాహ్న భోజనం, వంట సామగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఎంపీడీవో ఇనుగొండ స్వరూప, ప్రధానోపాధ్యాయురాలు, కార్యదర్శి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ర్యాలీ

జగిత్యాల, డిసెంబర్ 24: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల

పట్టణాభివృద్ధికి కృషి

జగిత్యాల, డిసెంబర్ 24: జగిత్యాల పట్టణాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ అధ్యక్షురాలు అడువాల జ్యోతి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి హాజరయ్యారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆలయాల వద్ద సదుపాయాల కల్పనకు రూ.12 లక్షలు, రంజాన్ పండుగ ఏర్పాట్ల కోసం రూ.15 లక్షల మంజూరుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. అనంతరం వార్డు సభ్యులుగా నియామకమైన వారికి ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంపులు స్వాధీనం

కథలాపూర్, డిసెంబర్ 24: కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 117 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపులను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ వినోద్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఇసుకను నిల్వ ఉంచిన స్థలానికి వెళ్లామన్నారు. అక్రమంగా 117 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వ ఉంచినట్లు గుర్తించి సీజ్ చేశామన్నారు. ఇందులో 87 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను వేలం వేయగా రూ. 87 వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. మిగతా ఇసుకకు వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఆర్‌ఐ మద్దెల నాగేశ్, మురళి, వినోద్ పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు సరికాదు

జగిత్యాల, డిసెంబర్ 24: అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు సరికాదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుమాల రాజకుమార్, చెరుకు జాన్, శ్రీరామ్ భిక్షపతి, బాలముకుందం, అడువాల లక్ష్మణ్, పాలెపు రాజేంద్రప్రసాద్, ప్రకాశ్, మహేశ్వరరావు, రాజా గౌడ్, తదితరులున్నారు.